శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## పోలేరమ్మ జాతర మన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక

- వెంకటగిరి పోలేరమ్మ జాతరలో పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు
- వేమిరెడ్డి దంపతులకు ఆలయ పెద్దల ఘన స్వాగతం
- పోలేరమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**కోవూరు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** శక్తి స్వరూపిణి పోలేరమ్మ అమ్మవారి కృపతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పరిశ్రమలు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని వేమిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు. తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో వైభవంగా నిర్వహిస్తున్న పోలేరమ్మ జాతరకు హాజరైన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలకు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్న వేమిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వేమిరెడ్డి దంపతులకు అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. జాతర సందర్భంగా పోలేరమ్మ తల్లిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అన్నారు. ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించే జాతరలు సంస్కృతి, సాంప్రదాయాలు, సామాజిక ఐక్యత, భక్తి, ప్రవృత్తికి ప్రతీకలన్నారు. చారిత్రాత్మక వెంకటగిరి పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు 40 లక్షల రూపాయలు నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పోలేరమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యవర్గంతో పాటు ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 18967 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 71.430 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్‌ఎఫ్‌సికి 250, ఎన్‌ఎఫ్‌సికి 400, పెన్నా డెల్టాకు1000, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.682 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## నూతన నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా హిమాన్షు శుక్లా

### అనంతపురం జిల్లా కలెక్టర్‌గా ఓ ఆనంద్ బదిలీ





**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త** నూతన నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా ఆంధ్రప్రదేశ్ సమాచార ,ప్రజా సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లా నియమితులయ్యారు. బదిలీల్లో భాగంగా నెల్లూరు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఓ ఆనంద్ అన్నంతపురం జిల్లాకు బదిలీ కానున్నారు 2013 బ్యాచ్‌కి చెందిన ఐఏఎస్ హిమాన్షు శుక్లా అసిస్టెంట్ కలెక్టర్, విశాఖపట్నం (దశ 2 శిక్షణ),సబ్ కలెక్టర్, తిరుపతి, విజయవాడ జాయింట్ కలెక్టర్ అదనపు జిల్లా మేజిస్ట్రేట్, గుంటూరు. డైరెక్టర్, చేనేత వస్త్రాలు మేనేజింగ్ డైరెక్టర్, ఏపి, పశ్చిమ గోదావరి కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా డైరెక్టర్, ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్, ఏపి డిజిటల్ కార్పొరేషన్ ప్రస్తుతం డైరెక్టర్, ఐఅండ్‌పిఆర్ ఎక్స్ అఫీషియో జాయింట్ సెక్రటరీ,జియేడీగా విధులు,నిర్వహిస్తూ ప్రభుత్వ బదిలీల భాగంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ గా బాదీలీ కానున్నారు.

## ఈదురులో సోమిరెడ్డి సుడిగాలి పర్యటన





**తోటపల్లిగూడూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు మండలంలోని ఈదురు పంచాయతీలో గురువారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తోటపల్లిగూడూరు మండలంలోని ఒక్క ఈదురు గ్రామంలోని 60 లక్షల రూపాయలతో వాటర్ ప్లాంట్లు, 80 లక్షల రూపాయలతో ఈదురు నుంచి సీఎస్‌పురం లింక్ రోడ్లుకు శంకుస్థాన చేసి అలాగే ఈదురు ఎస్సీ కాలనీలో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసి అదే గ్రామంలో 43 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన సచివాలయ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి మాజీ శాసనసభ్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి నిద్రలేచింది మొదలు కొని పడుకోపోయేదాకా తనను దూషించ డం తప్ప వేరే పని లేదని ఆయన విమర్శించారు. అలాగే నాతో పాటుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును పలు రకాలుగా విమర్శిస్తూ దూషిస్తు న్నాడని అది మంచి పద్ధతి కాదని కాకాణిని హెచ్చరించారు. అలాగే గత ప్రభుత్వంలో అవినీతికి అక్రమాలకు పాల్పడి జైలు జీవితం గడిపి వచ్చిన నువ్వా మమ్మల్ని విమర్శించేది గుర్తుపెట్టుకో అని కాకాణిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ గ్రామాల అభివృద్ధికి కొన్ని కోట్లు ఖర్చు చేస్తున్న విషయం తెలియదా అని వైసీపీ నాయకులను సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఇతర దేశాలకు వెళ్లి దొంగ డాక్యుమెంట్లు సృష్టించి తాను అవినీతి అక్రమాలు చేశారని సంపాదించుకొని వడబెట్టుకున్నానని తప్పుడు ప్రచారం చేసి నాపై నిందలు వేయాలని చూసిన కాకాణి గోవర్ధన్‌రెడ్డి పరిస్థితి జైలు పాలైన విషయం గుర్తు చేసుకోవాలని ఆయన వైసీపీ నాయకులకు సూచించారు. అలాగే మైనింగ్‌లో అక్రమాలు జరుగుతున్నాయని తెలిసి అక్కడ ఉన్న స్థానికులకు అండగా నిలబడి ఆ క్వార్జ్ మైనింగ్ పనులు ఆపాలని నిరాహార దీక్ష చేస్తుంటే అప్పటి చేతకాని వైసీపీ ప్రభుత్వం హిజ్రాలను పంపించి నాపై దాడి చేయించాలని చూశారని అంత నీచమైన పరిస్థితి వైసీపీ పార్టీదని ఆయన విమర్శించారు. అయితే కాకాణి గోవర్ధన్‌రెడ్డి రెచ్చగొట్టి పంపించిన హిజ్రాలు తర్వాత తమ వద్దకు వచ్చి మాకు విషయం తెలియదని తన దగ్గర క్షమాపణ కోరుకున్నారని చంద్రమోహన్‌రెడ్డి గుర్తు చేశారు. ఈ రోజు రైతులు సుబిక్షంగా సంతోషంగా నెల్లూరు జిల్లాలో ఉన్నారంటే అందుకు కారణం 23లో ఎన్టీ రామారావు సోమశిల డ్యామ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు కాబట్టి ఈ రోజు నెల్లూరు జిల్లా సస్యశ్యామలంగా ఉందని ఆయన గుర్తు చేశారు. అలాగే గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో అరాచక పాలన గడిచిందని ఆ విషయం ప్రజలు ఇంకా మర్చిపోలేదని ఆయన గుర్తు చేశారు. ఏదేమైనా ప్రజలు అర్థం చేసుకొని దుర్మార్గుల పాలనను అంతమొందించి కూటమి ప్రభుత్వానికి విజయానందించి రాష్ట్రానికి ఎంతో మేలు చేశారని ప్రజలను ఉద్దేశించి అన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఎంతో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుగా ప్రజలను ఆదుకుంటాయని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బాబు నాయుడు, చిన్నబాబురెడ్డి, సన్నారెడ్డి సురేష్ రెడ్డి, రఘుబాబు, రావి అనిల్ కుమార్ చౌదరి, రావి రవి నాయుడు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకి భీమా చెక్కులని అందించిన టిట్కో చైర్మన్ వేములపాటి



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజవర్గం గుడిపాల్లిపాడు అరుంధతి వాడలో ప్రమాదావశాత్తు మరణించిన జనసేన కార్యకర్త రావినూతల బాబు కుటుంబాన్ని పరామర్శించి వారి సతీమణి రావినూతల భాగ్యలక్ష్మికి జనసేన క్రియాశీలక సభ్యత్వం తాలూకు బీమా ఐదు లక్షల రూపాయలు అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు ఏపి టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ గురువారం అందజేశారు. నెల్లూరు జిల్లా నాయకులు నూనె మల్లికార్జున్ యాదవ్, సందర రామిరెడ్డి, గునుకుల కిషోర్, జమీర్, పావుజెన్ని శేఖర్ రెడ్డి, రాము, కాకు మురళి రెడ్డి, బాలు, శ్రీకాంత్, హుస్సేన్, వెంకట యాదవ్, పవన్ యాదవ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్లు, జేసిబి పట్టివేత



**కావలి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** కావలి మండలం, తాళ్లపాలెం చెరువు నుంచి గ్రావెల్ ను అక్రమంగా తరలిస్తున్న మూడు డాక్టర్లను,జెసిబిను మైనింగ్ అధికారులు గురువారం నిర్వహించి పట్టుకుని కావలి తాసిల్దార్ కార్యాలయానికి తరలించడం జరిగింది

## తెలుగు ప్రజల రక్షణకు ప్రభుత్వం కృషి చేస్తోంది

### - ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త** నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు ప్రజలను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ నిరంతరం పనిచేస్తున్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నేపాల్‌లో చోటు చేసుకున్న పరిస్థితులను తెలుసుకున్న వెంటనే అక్కడ ఉన్న తెలుగువారిని సురక్షితంగా తీసుకువచ్చేందుకు మంత్రి నారా లోకేష్ వేగంగా స్పందించారన్నారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ పర్యటనను కూడా రద్దు చేసుకుని కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సహాయక చర్యలు చేపట్టారని వివరించారు. సుమారు 215 తెలుగు ప్రజలను రక్షించేందుకు ప్రత్యేక ప్రణాళికతో కృషి చేస్తున్నారని చెప్పారు. ఢిల్లీలోని ఏపీ భవన్లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి పరిస్థితులను గమనిస్తున్నారని, చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా చూశారని చెప్పారు. బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడం మొదలు.. ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను లోకేష్ నిరూపించారన్నారు. జిల్లా అధికారులు కూడా ప్రత్యేక క్యూఆర్ కోడ్‌ను ప్రవేశపెట్టారని, సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బుచ్చి నగర పంచాయితీ,వ్యాపారస్తులను ఇబ్బందులకు గురి చేస్తుంది : సిపిఎం



**బుచ్చి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ వారు వ్యాపారస్తులను ఇబ్బందుకు గురి చేస్తున్నారని సిపిఎం నాయకులు ముత్యాల గురునాథం విమర్శించారు.సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు స్పష్టమైన వైఖరి లేకుండా అఖిల పక్షంతో చర్చించకుండా ఆక్రమణలు తొలగింపు అని ఒకసారి చెప్పారు.కాలువ పూడికతీత అని మరోకసారి చెబుతున్నారు. ముందే వర్షాకాలం నగర పంచాయితీ వైఖరి కారణంగా వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని విమర్శించారు.గతంలో చెన్నూరురోడ్డులో నెలలు కాలాం వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టారు.సాధించింది శూన్యం అని ఆయన విమర్శించారు. ఒక ప్రణాళిక లేకుండా చేయడం పద్దతి కాదని ఆయన హితవు పలికారు.

## 17న మండల సర్వసభ్య సాధారణ సమావేశం



**ఉదయగిరి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరిలో ఈనెల 17న బుధవారం 10గంటలకు ఉదయగిరి మండల సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ అప్పాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు మూలే పద్మజ వినయ్‌రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో శాఖల వారీగా గ్రామాభివృద్ధి, గ్రామ పంచాయతీ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం జరుగుతుందని అన్నారు. గృహ నిర్మాణం వెలుగు పథకం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విద్యాశాఖ గ్రామీణ మంచినీటి సమస్య వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకశాఖ, నీటిపారుదల శాఖ, అటవీశాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, విద్యుత్ శాఖ తదితర శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారని ఎంపీడీఓ అప్పాజీ తెలిపారు.

## రెవెన్యూ శాఖ అధికారులకు మార్గదర్శకంగా నిలిచిన కలెక్టర్ ఓ ఆనంద్

- బదిలీపై వెళ్తున్న కలెక్టర్ ఆనంద్‌కు రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ వీడ్కోలు
- ఆనంద్ సేవలను హృదయపూర్వకంగా అభినందన
- ఏపీ ఆర్ ఎస్ ఏ జిల్లా అధ్యక్షుడు అల్లం పాటీ పెంచల్ రెడ్డి





**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్‌గా విశిష్టమైన సేవలందించిన ఓ. ఆనంద్ ఐఏఎస్ బదిలీపై వెళ్తున్న సందర్భంలో, వారి సమర్థనిర్వహణను, ప్రజా సమస్యలపై చూపిన శ్రద్ధను, రెవెన్యూ యంత్రాంగంతో కలసి చేసిన సమన్వయాన్ని, వారి సేవలను రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా శాఖ గర్వంగా స్మరించుకుంటోందని శాసన విధానాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ, విపత్తుల నిర్వహణలో చూపిన చొరవతో పాటు, రెవెన్యూ శాఖ అధికారులకు మార్గదర్శకంగా నిలిచి సహకారం అందించారు. జిల్లా ప్రజలతో మమేకమై, సమస్యల పరిష్కారంలో చూపిన తక్షణ స్పందన ఆదర్శప్రాయమని జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ తరపున, ఓ. ఆనంద్ సేవలను హృదయపూర్వకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాల్లో మరింత ప్రతిష్టాత్మకమైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నమని తెలిపారు.

## సూపర్ సిక్స్.. సూపర్ హిట్‌తో వైసీపీ నేతల ఏడుపులు, పెడబొబ్బలు

- సాగరమాల రోడ్ల కోసం రూ.2.56 కోట్లు పన్ను చెల్లించి ఏఎంఆర్, వీడీబీ కంపెనీలు గ్రావెల్ తోలుకుంటే మేం దోచుకున్నామంటారా
- దోపిడి అంటే ఏంటో తెలుస్తా.. గత ప్రభుత్వ హయాంలో సర్వేపల్లి, కనుపూరు చెరువు నుంచి కోట్లాది రూపాయల విలువైన గ్రావెల్ ను రైతుల పేర్లతో లేఅవుట్లకు అమ్ముకోవడం
- జాతీయ రహదారుల నిర్మాణాలకు గ్రావెల్‌ను తోడేరు నుంచి తోలుతారా
- మా రాజకీయ జీవితంలో ఎప్పుడూ వెదవ పనులు చేయలేదు.. చేయబోము
- అవినీతి, అక్రమాలు, దోపిడి, అరాచకాలతో పాటు అజ్ఞాతవాసంతో ఎన్నో రికార్డులు సృష్టించిన మా కాకాణికి డాక్టర్ 204 పేరుతో మరో డాక్టరేట్ ఇవ్వాల్సిందే
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



**నెల్లూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త- వైద్యం** సూపర్ సిక్స్..సూపర్ హిట్‌తో వైసీపీ నేతలు ఏడుపులు.. పెడ బొబ్బలు పెడుతున్నారని సర్వేపల్లిఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డిఅన్నారు.నెల్లూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో టీడీపీ సీనియర్‌నాయకులు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాటలతోనే దున్నేస్తున్నాడన్నారు. నిత్యం నన్ను,టీడీపీని, మా నాయకుల్ని తిట్టందే ఆయనకు తిన్నది అరగడం లేదన్నారు.ఫ్యాన్ వేస్తే నేనుఎగిరిపోతానంట..నాయకు ఆయనమాదిరిగా ఊ ళ్లోళ్లవి అడ్డంగా తినే అలవటు లేకపోయా. ఆయనంటే అడ్డంగా దొరికిందంతాతినడం..ఒంటికి పట్టిన కొవ్వునుకరిగించుకోవడానికి బేఇయాట్రిక్ సర్జరీలు చేయించుకోవడం, తిరిగి ఊళ్లోళ్ల సొత్తు మీద పడటం, మొన్నటి దాకా 2014లో గోవా నుంచి కల్తీ మద్యం తెప్పించిన కేసులో సహ నిందితుడు రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి కోసం చెలరేగిపోయాడు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చూసి చూసి చెక్కతో కొట్టి పంపించేశాడు.

మిగతా 2 పేజీలో

## సూపర్ సిక్స్.. సూపర్ హిట్‌తో వైసీపీ నేతల ఏడుపులు, పెడబొబ్బలు

మొదటి పేజీ తరువాయి

అక్కడి నుంచి తలదించుకుని వెనక్కి వచ్చేలా తరిమేశాడు. మా నాయకుడు చంద్రబాబునాయుడు పేరు ఎత్తే అర్హత గోవర్ధన్‌రెడ్డికి ఎక్కడిది. మా కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాలతో ముందుకు సాగుతుంటే వైసీపీ ప్రభుత్వం అరాచకాలు, అవినీతికే పరిమితమైందన్నారు. మద్య నిషేధం పేరుతో అధికారంలోకి వచ్చి నాసిరకమైన మందుతో వ్యాపారం చేసి 30 వేల మంది ఆడపడుచుల తాళిబొట్లు తెంచిన చరిత్ర వైసీపీది. ఓట్ల కోసం మద్యపాన నిషేధం అని మాటిచ్చి చివరకు రూ.3500 కోట్లు అడ్డంగా దోచేశారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. వృద్ధులు, వితంతువులకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15వేలు పింఛన్ ఇచ్చే రాష్ట్రం దేశంలో ఎక్కడుందో చెప్పండి అన్నారు. అనంతపురంలో నిన్న నిర్వహించిన సూపర్‌సిక్స్- సూపర్ హిట్ కార్యక్రమం సూపర్ సక్సెస్ కావడంతో ఓర్వలేక అక్కడ జగన్‌రెడ్డి.. ఇక్కడ కాకాణి మా పైన పడి ఏడుస్తున్నారు అన్నారు. వెంకటాచలం మండలంలో మేం కోట్ల రూపాయల విలువైన గ్రావెల్ కొట్టేస్తున్నామని పదే పదే నోరు చించేసుకుంటున్నాడు. ముత్తుకూరు తీర ప్రాంతంలో సాగరమాల ప్రాజెక్టులో భాగంగా రహదారుల నిర్మాణం జరుగుతోంది. ఆ ప్రాజెక్టును ఏఎంఆర్, రిత్విక్స్ ప్రాజెక్ట్స్ కంపెనీలు చేస్తున్నాయి. ఆయా కంపెనీలు తాము చేస్తున్న పనులకు గ్రావెల్ తోలుకుని రూ.1.86 కోట్ల సీనరేజ్ చెల్లించారు. మొన్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉదయగిరి నుంచి పోటీ చేసుత్ను మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కుమారుడు అభిషేక్ రెడ్డికి చెందిన కంపెనీ అయిన వీడీబీ పోర్టు రోడ్డు పని చేస్తోందన్నారు. వీడీబీ కంపెనీ 1,53,695 క్యూబిక్ మీటర్లు, 54309 యూనిట్లు, 7758 ట్రిప్పుల గ్రావెల్ తోలుకుని రూ.63.45 లక్షల సీనరేజ్ రెండు కంపెనీలు కలిపి రూ.2.56 కోట్లు చెల్లించాయి. మేకపాటి అభిషేక్ రెడ్డికి ఫోన్ చేసి జాతీయ రహదారి పనులు అవసరం లేదని, గ్రావెల్ తీసుకెళ్లొద్దని కాకాణి చెప్పగలడా. సాగరమాల రోడ్లు మాకు అవసరం లేదని అయినా కాకాణి చెప్పాలి. లేదంటే గ్రావెల్‌ను తోడేరు నుంచి తోలించాలి. నిద్రలేచినప్పటి నుంచి గ్రావెల్‌లో సోమిరెడ్డి దోచేశాడు. సోమిరెడ్డి కొడుకు దోచేశాడు అని తప్ప రెండో మాట రాదా. వైసీపీ హయాంలో సర్వేపల్లి రిజర్వాయర్, కనుపూరు చెరువులో గ్రావెల్ మొత్తం లేపేశాడు. రైతుల పేరు రూ.1 మాత్రమే సెస్ చెల్లించి మా అల్లీపురం చుట్టు పక్కల వేసిన లేఅవుట్లన్నీంటికి గ్రావెల్ తోలి కోట్ల రూపాయలు దోచుకున్నాడు. ఎస్ఈజెడ్ భూముల్లో సిలికా మైనింగ్ అంటూ నోటికొచ్చినట్లు మాట్లాడాడు. అధికారులను బొక్కలో వేయిస్తానంటూ బెదిరిస్తున్నాడు. ఆఎస్ఈజెడ్ మా సీవీ రావుది. జగన్‌రెడ్డి 2019లో సీఎం కాగానే ఆ ఎస్ఈజెడ్‌ను రద్దు చేశారు. సీవీ రావు న్యాయ పోరాటం చేసి మరో ఇండస్ట్రీ పేరుతో అనుమతులు తెచ్చుకున్నారు. కాకాణి చెబుతున్న సిలికా మైనింగ్‌కు 10-10-2023న 80 ఎకరాల్లో అనుమతి ఇచ్చారు. ఆ సమయంలో ఉన్నది వైసీపీ ప్రభుత్వమే. ఆ కంపెనీకి ఎందుకు మైనింగ్ లీజు మంజూరు చేశారో ఆయనే చెప్పాలి. ఇది మైన్‌కు సంబంధించి 2018లో పబ్లిక్ హియరింగ్ నిర్వహించి ఎన్విరాన్ మెంట్ క్లియరెన్స్ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం వస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామని రంకెలేస్తున్నాడు. ఎవరిపై చర్యలు తీసుకుంటాడు. వాళ్ల ప్రభుత్వంలో అనుమతులిచ్చిన అధికారులపై చర్యలు తీసుకుంటారా. మరుపూరులోని ఒక భూమిలో టేకు చెట్లు నరికేశామని మాట్లాడారు. తమ భూమిలోని టేకు చెట్లు నరికేశారని రాజేశ్వరమ్మ ఫోన్ చేసి చెప్పారు. నెల్లూరుకు చెందిన నందా ఫ్యాన్సీ యజమానులు వచ్చి ఆ భూముల తమవని, తమ పొలంలో చెట్లు తాము కొట్టుకున్నామని చెప్పారు. అదే క్రమంలో గుంటూరుకు చెందిన మరొకరు వచ్చి ఆ భూముల తమవని చెప్పుకొచ్చారు. ఇవన్నీ విన్నాక తహసీల్దారుకు ఫోన్ చేసి ముగ్గురిలో ఎవరది న్యాయమైతే.. వారికి న్యాం చేసి మిగిలిన వారిపై చర్యలు తీసుకోమని సూచించా. నేను కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాదిరిగా మరుపూరులో 57 ఎకరాల ప్రభుత్వ భూములను ఇన్ కం టాక్స్ కట్టే వారి పేర్లపై రాయించలేదు. వీరవసంతరావు లాంటి తహసీల్దార్లు సస్పెండ్ అయ్యేలా అక్రమాలను ప్రోత్సహించలేదు. మా రాజకీయ జీవితంలో అలాంటి వెదవ పనులను ఎప్పుడూ చేయలేదు. చేయబోము. నిద్రలేచినప్పటి నుంచి పచ్చి బూతులు, పచ్చి అబద్దాలు మాట్లాడటం మా నైజం కాదని కాకాణి గుర్తుంచుకోవాలన్నారు. 2014లో కాకాణి, రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి గోవా నుంచి తెచ్చి పంచిన కల్తీ మద్యం తాగి అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. అదే కేసులో రిమాండ్ అనుభవిస్తూ ఇంటర్నేషనల్ స్మగ్లర్ అప్పూ చనిపోయాడు. ఎందరో అమాయకులు ప్రాణాలు కోల్పోవడంతో పాటు వేలాది మంది తీవ్ర అనారోగ్యానికి గురవడానికి కారణమైన ఆ కేసు ఆషామాషీది కాదు. ప్రజల సొత్తు ఎలా దోపిడి చేయాలో, గ్రావెల్‌ను ఎలా ఖాళీ చేయాలో ఊళ్ళోళ్ళ ఆస్తులు ఎలా కొట్టేయాలో పరిశోధనలు చేసినందుకు ఆయనకు పీహెచ్‌డీ ప్రధానం చేసినట్టున్నారు. ఇప్పుడు ఆయనకు మరో పీహెచ్‌డీ ప్రధానం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. నకిలీ డాక్యుమెంట్ల కేసులో 60 రోజులు కనిపించకుండా పోయాడు. మొన్న రుస్తుం మైనింగ్ కేసులో మొదట చింతామణిలో 57 రోజులు అరణ్యవాసం గడిపాడు. అరెస్టు అయ్యాక జైలులో 87 అజ్ఞాత వాసం పూర్తిచేసున్నాడు. మొత్తంగా 117 రోజుల అరణ్య వాసం, 87 రోజుల అజ్ఞాత వాసంతో 204 రోజులు కనిపించకుండాపోయి రికార్డు సృష్టించాడు. ఇన్ని ఘనతలు సాధించినందుకు డాక్టర్ 204 పేరుతో కాకాణికి మరో పీహెచ్‌డీ ప్రధానం చేయాల్సిందే. ఒక ప్రజాప్రతినిధిగా వెలగబెట్టిన వ్యక్తిగా 204 రోజులు కనిపించకుండా పోయినందుకు జిల్లా అధ్యక్షుడిగా నియమించుకున్నారు. వైసీపీకి ఇంతకంటే పెద్ద మనిషి దొరకలేదు. మాటకొస్తే మేమొస్తే.. మేమొస్తే అంటూ అందరిని బెదిరిస్తున్నాడు. మొన్నటిదాకా అధికార దర్పంతో అరాచకాలు చేయబెట్టే గత ఎన్నికల్లో ప్రజలు కాకాణిని తరిమి తరిమి కొట్టారనే విషయం గుర్తుంచుకోవాలి.

## బచ్చు వీరస్వామిని సత్కరించిన ఆర్యవైశ్యు నేతలు



**కావలి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** ఆర్యవైశ్య ప్రముఖులు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానం అధ్యక్షులు అయిన బచ్చు వీరా స్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కావలి పట్టణ ఆర్యవైశ్య నేతలు అమర వేదగిరి గిరి సుబ్బరాయుడు గుప్తా, సరాబుస త్యనారా యణ, ఏల్చూరి వెంకట రవి, పెండేల వేమారావు, గాదంశెట్టి వేణుగోపాల్, భోగ్గవరపు సత్యనారాయణ, పాదర్తి నాగరాజులు ఆయనను దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడారు బచ్చు వీరాస్వామికి గ్రామ దేవత శ్రీ కనుగోలమ్మ తల్లి, శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరడం జరిగిందని తెలియజేశారు.

## కుప్పాల వంశీ పై పలువురు దాడి



**కావలి, సెప్టెంబర్11, ప్రభాతవార్త:** కావలి పట్టణం వెంగళరావు నగర్ లోని పీటర్ పాల్ స్ట్రీట్ లైన్లో నివాసం ఉంటున్న కుప్పాల వంశీ పై దావులూరి కొండయ్య, అక్కిలిగుంట ఏషయా మరో ఐదుగురు దాడిచేసారని బాధితుడు కుప్పాల వంశీ గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడారు కావలి పట్టణంలోని తుఫాన్ నగర్ శ్రీవాణి స్కూల్ దగ్గర నుంచి బీరువాలు ఫ్యాక్టరీ మీదుగా తరుముకుంటూ కొట్టి చంపేస్తామని బెదిరించారని దీనితో భయాందోళనకు గురి కావడం జరిగిందన్నారు వంశీ కి గాయాలు కావడంతో కావలి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు

## సిఫార్సు చేసిన మోతాదులోనే ఎరువులు వాడుకోవాలి



**కోవూరు, సెప్టెంబరు11 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే రైతులు వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన మోతాదులోనే యూరియా వాడుకోవాలని మండల వ్యవసాయాధికారిణి టి. రజని తెలిపారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ సచివాలయంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ ఇష్టానుసారంగా యూరియా వాడడం వలన నేల స్వభావం దెబ్బతిని వాతావరణంలో కాలుష్యం ఏర్పడి తెగుళ్ల సోకే అవకాశం కూడా ఉంటుందన్నారు. వీటి వలన సాగు ఖర్చు పెరగడమే కాకుండా దిగుబడి కూడా తగ్గే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు పచ్చిరొట్ట ఎరువులపై కూడా దృష్టి సారించి భూమి సారాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు కీర్తన, రైతులు ఉన్నారు.

## ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ను పునరుద్ధరించాలి



**కావలి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల ఫోరం, ఆంధ్రప్రదేశ్ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 అనుసరించి 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు(7361 మంది), పోలీసులు(1821), గ్రూప్ 1 గ్రూప్ 2 ఉద్యోగులకు(1800) పాత పెన్షన్ సాధనకై రాష్ట్రవ్యాప్తంగా గురువారం పాత తాలూకా కేంద్రాల వద్ద నల్ల బ్యాడ్జీలతో బాధ్యులు నిరసనను తెలిపారు. అందులో భాగంగా కావలి తాసిల్దార్ కార్యాల యం నందు నిరసన తెలియజేసి కావలి తాసిల్దార్ శ్రావణ్ కుమార్ కు వినతి పత్రాలు అందజేసి బాధ్యులు మాట్లాడారు ఆంధ్రప్రదేశ్ ఒకే రాష్ట్రంలో అత్యున్నత హోదాలో ఉన్న అధికారులకు ఒక న్యాయం దిగువ స్థాయిలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒక న్యాయం సరైనది కాదని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తక్షణం స్పందించి మన రాష్ట్రంలో ఉన్న 11000 మంది ఉద్యోగ ఉపాధ్యాయులకు పోలీసులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం పాత పెన్షన్ ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సురేష్ వేణు రమేష్ ప్రభాకర్ రాజేష్ మల్లికార్జున వెంకటరెడ్డి హరికృష్ణ పుల్లయ్య సురేష్ మస్తానయ్య శ్రీనివాసులు కృష్ణ 2003 డిఎస్సి ఉపాధ్యాయులు, ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రతినిధులు, పాల్గొన్నారు.

## కల్వర్టు మూసి వేయకుండా ఇబ్బందుకు గురి చేస్తున్నారంటూ ఫిర్యాదు



**సీతారామపురం సెప్టెంబర్ 11ప్రభాతవార్త :** గత సంవత్సరం నుండి కల్వర్టు కాలువను మూసివేయకుండా 167 బి జాతీయ రహదారి కాంట్రాక్టర్లు తాము ఎస్టీలమని నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని సీతారామపురం మండలం బోడ సిద్దాయపల్లి గ్రామానికి చెందిన ఎస్టి కాలనీ వాసులు తహసిల్దారు ఫణిహోకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 167 బి జాతీయ రహదారి కాంట్రాక్టర్లు మా కాలనీ వద్ద చిన్నపాటి కల్వర్టుతో పాటు కాలువ నిర్మించి తాము ఎస్‌టిలమని కారణంతో మా కాలనీవైపు మాత్రమే మూసి వేయకుండా వదిలేశారని అన్నారు. దాని ఫలితంగా అక్కడ చెత్తా చెదారం చేరి మురుగునీరు ఏర్పడి దుర్గందం వెదజల్లుతుందని దాని వలన తాము తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఇక్కడ ఎప్పుడు జనసంచారం ఉండడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈకాలువ అలాగే ఉంటే దాని పక్కనే తమ కి అక్కడ నుండి వెళ్ళే వారికి ఈ దుర్గంధపు వాసన పీల్చడం వల్ల శ్వాస కోశ వ్యాధులు వస్తున్నాయని అన్నారు. ఇప్పటికే అక్కడ చిన్నారి కాలువలో పడి గాయాలయ్యాయని మరో గేదే పడి మృతి చెందిందని తెలిపారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.

## ప్రతి మండలంలో బయోరీసోర్స్ సెంటర్ ఏర్పాటు



**కావలి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రతి మండలంలో ఒక బయోరీసోర్స్ సెంటర్ (జీవ వనరుల తయారీ కేంద్రం) ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఏపీ కమ్యూనిటీ నాచురల్ ఫార్మింగ్ సంస్థ (ప్రకృతి వ్యవసాయ సంస్థ) పనిచేస్తున్నట్లు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజ్ కుమార్ తెలిపారు. కావలి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ వనరుల తయారీ కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ పద్దతులు, ప్రకృతి వనరుల తయారీపై రైతులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఎం రాజ్ కుమార్ మాట్లాడారు జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని రైతులకు మరింత చేరువ చేయడానికి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొత్తపల్లిలోని తయారీ కేంద్రంలో పల్నాడు, బాపట్ల, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ప్రకృతి వ్యవసాయ రైతులకు జీవామృతాలు, కషాయాలు వంటి ప్రకృతి సిద్ధమైన వనరుల తయారీ గురించి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. తక్కువ పెట్టుబడితో ఆరోగ్యకరమైన పంటలు, అధిక ఆదాయాన్నిచ్చే ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై జిల్లాలో రైతులందరూ ఆసక్తి చూపేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 20 బయో రిసోర్సెస్ సెంటర్లు ఉన్నాయని, త్వరలోనే ప్రతి మండలానికి ఒక సెంటర్ను నెలకొల్పేలా రైతులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సెంటర్ల ఏర్పాటుకు ప్రభుత్వ పరంగా అన్ని విధాల తోడ్పాటునందిస్తున్నట్లు తెలిపారు. ఈ సెంటర్ల ద్వారా ప్రకృతి వ్యవసాయానికి అవసరమయ్యే అన్ని రకాల జీవన ఎరువులు, కషాయాలను తక్కువ ధరకు అందించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పశువుల ఎరువు, ఆకులు, కంపోస్ట్, వర్మీ కంపోస్ట్ లాంటి సహజ ఎరువులు మట్టి సారాన్ని పెంచుతాయని రైతులకు వివరించారు. బహుళ జాతి విత్తనాలు (పి ఎం డి ఎస్) వినియోగం కూడా భవిష్యత్ తరాలకు మట్టిశక్తి కాపాడేందుకు తోడ్పడుతుందన్నారు. రైతులందరూ కూడా ప్రకృతి వ్యవసాయం వైపు ఆసక్తి చూపించాలని, ప్రభుత్వ పరంగా రైతులను ప్రోత్సహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం మునిరత్నం, మాస్టర్ ట్రైనర్ మాధవరావు, రైతులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య.



**కలిగిరి, శెప్టంబర్11, ప్రభాతవార్త;** కలిగిరిలో గురువారం చిట్టూరి మాదవి(38)అనే ఒంటరి మహిళ ఉరివేసు కొని మృతి చెందినట్లు కలిగిరి యస్ఐ ఉమామహేశ్వరరావు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కలిగిరికి చెందిన మాదవిని కావలి మండలం చలంచర్లకు చెందిన ఓవ్యక్తితో వివాహమైంది. బార్యాబర్త లమద్య గొడవలు తలెత్తడంతో మృతురాలు పుట్టినల్లైన కలిగిరిలోనే బాడుగింట్లో కాపురముం టుంది. మృతురాలికి ఒక కూతురు, ఒకకొడుకు ఉన్నారు. ఇద్దరు పిల్లలను చదివించుకుంటూ ఒంటరిగా జీవిస్తుంది. అయితే మృతురాలు ఓవ్యక్తితో అక్రమ సంభందం పెట్టుకుందనే నెపంతో బుదవారం రాత్రి కొంతమందివ్యక్తులు మృతురాలు మాదవిపై దాడిచేశారన్నారు. ఆ బాధను తట్టుకోలేని మృతురాలు గురువారం ఉదయంఎవరూలేని సమయంలో ఉరి వేసుకుంది. విషయంతెలుసుకున్న కుటుంబసభ్యులు ఉరితొలగించి ఓ ప్రవేటు వైద్యశాలకు తీసుకురాగా మృతిచెందినట్లు బాదితులు తెలిపారని ,బాదితుల పిర్యాదుమేరకు కేసునమోదుచేసి శవాన్ని పోస్టుమార్టం తరలించామనియస్ఐ తెలిపారు.

## ఇంటింటికి తిరిగి సర్వేలు నిర్వహించలేం

## ఆందోళనకు సిద్దమవుతున్న సచివాలయ సిబ్బంది



**వలేటివారిపాలెం సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది తమ సమస్యల పరిష్కా రానికి సిద్ధమవుతున్నారు. 15రోజుల్లో సమస్య లు పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని ప్రభుత్వానికి అల్టిమేటం జారీచేశారు. ఈ మేరకు రాష్ట్రజా యింట్ యాక్షన్ కమిటీ తరపున ముందస్తు సమాచా రంను ఆయా మండలాల ఎంపీడీవోలకు వినతపత్రం ద్వారా తెలియచేశారు. ఇందులో బాగంగా గురువారం వలేటివారిపాలెం మండలంలో పనిచేస్తున్న వివిద గ్రామాల సచివాలయ సిబ్బంది తరపున పలువురు ఉద్యోగులు ఎంపీడీవో నరేంద్రదేవ్‌కు వినతిపత్రం అందచేశారు. క్షేత్రస్థాయిలో వివిద పనుల సర్వేలు ఇతరత్రా పనుల నిమిత్తం ఇంటింటికి తిరగడం వలన తమ ఆత్మగౌరవానికి భంగం కలుగు తుందన్నారు. వీటి నుంచి విముక్తి కలిగించాలని కోరుతున్నారు. విద్యార్హతల మేరకు తమకు విధులు అప్పగించాలని కోరారు. ఇంటింటికి తిరిగి నిర్వహించే సర్వేలు ఇతరత్రా పనులునుంచి విముక్తి కల్పించాలని, పనిదినాలలోనూ, పనివేళలలోనూ మాత్రమే విధులు నిర్వహించాలని, ఉద్యోగులను ఆయా మాతృశాఖలకు బదిలీ చేయాలని, జూనియర్ అసిస్టెంట్ స్థాయి కల్పించాలని, నోషనల్ ఇంక్రిమెంట్లు, స్టేషన్ సీనియారిటీ ఆధారంగా ఆరేళ్లపదవీ కాలానికి ప్రమోషన్ ఇవ్వాలని తదితర సమస్యలను 15రోజుల్లో పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.25లక్షల సిబ్బంది ఆంధ్రప్రదేశ్ గ్రామవార్డు సచివాలయ ఉద్యోగలు ఐక్యవేదిక తరపున ఉద్యోగుల నియమనిబందనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టనున్నట్లు సచివాలయ సిబ్బంది నేతలు డి.రవికుమార్, యూ వెంకటేశ్వర్లు, ఇమ్రాన్‌ఖాన్, జె స్రవంతి, కె.శిరీషాలక్ష్మి తదితరులు తెలిపారు.

## తెలుగువారికి ఆపదంటే నారా లోకేష్ ముందుంటారు



**కోవూరు, సెప్టెంబరు11 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే ప్రశాంతమ్మతెలుగు ప్రజలు ఎక్కడ ఆపదలో చిక్కుకున్నా రక్షించేందుకు మంత్రి నారా లోకేష్ ముందుంటారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. నేపాల్‌లో చోటు చేసుకున్న విపత్కర పరిస్థితుల నుంచి తెలుగు ప్రజలను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి నారా లోకేష్‌కు ఆమె గురువారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నేపాల్ లో జరుగుతున్న మారణహోమంలో తెలుగువారు చిక్కుకున్నారని తెలియగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా స్పందించారన్నారు. అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని, ఉదయాన్నే హుటాహుటిన సచివాలయానికి చేరుకుని కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సహాయక చర్యలను వేగవంతం చేశారన్నారు. బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడం మొదలు ఢిల్లీలోని ఏపీ భవన్లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం, చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా చూశారని చెప్పారు. మానవీయ స్పందన, తమ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను లోకేష్ చాటి చెప్పారని వివరించారు. సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. జూన్ 2025లో కంబోడియాలో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో చిక్కుకున్న మీసాల ఆది బాబు వంటి తెలుగు యువకులను రక్షించడంలో లోకేష్ కృషి చేశారని, గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకుపోయిన తెలుగువారిని తీసుకురావడంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని స్వదేశానికి తీసుకురావడంలో చంద్రబాబు నాయుడుగారు కీలకపాత్ర పోషించి తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యతలను తెలియజేశారని కొనియాడారు.

## పెన్నా నదిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**నెల్లూరు క్రైమ్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** స్థానిక రంగనాయకులు పేటలోని తిక్కన పార్కు సమీపంలో పెన్నా నదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుతున్న సంతపేట పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతునికి సుమారు 45 ఏళ్ల వయసు ఉంటుందని, మృతుని వీపు పైన నాగుపాము, దమరుకం పచ్చబొట్టు ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి సంతపేట పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## విద్యుత్ ఉద్యోగుల క్రీడలలో నెల్లూరుసర్కిల్ విజేత



**బిట్రగుంట సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ ల పరిధిలో గుంటూరు నందు 09.09.2025 నుండి 11.09. 2025 టెన్నిస్ మరియు బాస్కెట్ బాల్ టోర్న మెంట్ నిర్వహించడమైనది. టెన్నిస్ టోర్నమెంట్ కి నెల్లూరు సర్కిల్ తరుపున పీ.సి జదరయా ఏఈ , బోగోలు మరియు యెన్.శ్రీనివాసులు రెడ్డి, లైన్మెన్ కొండాపురం పాల్గొని టీమ్ ఈవెంట్ నందు నెల్లూరు సర్కిల్ కు ద్వితీయ బహు మతి సాధించడమైనది. అలాగే ఓపెన్ సింగిల్ కేటగిరీ లో పీ సి జదరాయ , నెల్లూరు మరియు మహేష్, గుంటూరు జాయింట్ విన్నర్ గా సి పీ డి సి ఎల్ , చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ పీ . పుల్లారెడ్డి చేతుల మీదుగా బహుమతి తీసుకోవడమైనది.

## కొత్తపాలెంలోగడ్డివామి దగ్ధం



**జలదంకి, సెప్టంబర్11, ప్రభాతవార్త:** జలదంకి మండలం కొత్తపాళెంలో గురువారం జరిగిన అగ్నిప్రమాదంలో లోకిరెడ్డి మాల్యాద్రిరెడ్డికి చెందిన గడ్డివామి దగ్ధమైంది. బాధిత రైతు కదనం మేరకు గ్రామ ఉత్తర శివార్లలో మాల్యాద్రిరెడ్డి తన మూగజీవుల మేతకు దాదాపు 500 మోపుల గడ్డివామిని వేశాడు. అయితే సాయంత్రం వేళ ఏమైందోఏమోకాని వామినుంచి ఒక్కసారిగా మంటలు ఎగిసి పడడంఅందరిని షాక్‌కు గురిచేసింది. దీంతో గ్రామస్తులందరు అక్కడికి చేరుకున్నారు. అందుబాటులో వున్న స్ప్రేయర్లు, బక్కెట్లు వంటివాటితో మంటలను ఆర్పేప్రయత్నంచేశారు. దాదాపు గంటపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కావలి అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చేందుకు ప్రయత్నంచేశారు. అయిన ప్రయోజనం లేకపోయింది. ఆసమయంలో గ్రామంలోనేవున్న ఇన్‌చార్జ్ విఆర్ఓ మధు సంఘటనా స్థలానికివెళ్ళి పరిశీలించారు. వివరాలను అడిగితెలుసుకున్నాడు. పశువులను మేపుకొని జీవనంసాగిస్తున్న తనకు దాదాపు లక్షరూపాయల నష్టం వాటిల్లినట్లు రైతు వాపోయాడు. పరిస్థితిపై తీవ్ర విచారం వ్యక్తంచేసి ఆదుకోవాలని విఆర్ఓను వేడుకున్నాడు. అధికారులు స్పందించి ఆరైతును ఆదుకోవాలని అందరు విజ్ఞప్తిచేశారు.

## తెలుగువారిని రక్షించడంలో నారా లోకేష్ పాత్ర అపూర్వం: ఎమ్మెల్యే



**కావలి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** నేపాల్‌లో జరుగుతున్న అల్లర్ల కారణంగా చిక్కుకుపోయిన తెలుగు ప్రజలను సురక్షితంగా స్వస్థలాలకు రప్పించడంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాత్ర అపూర్వమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కొనియాడారు. సందర్భంగా గురువారం ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు నేపాల్‌లో జరుగుతున్న మారణహోమంలో తెలుగువారు ఉన్నారని తెలిసిన వెంటనే లోకేష్ గారు ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా స్పందించి, అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని నేరుగా అమరావతిలోని సచివాలయానికి చేరుకున్నారని తెలియజేశారు. రియల్టైమ్ గవర్నెన్స్ సెంటర్‌ను వార్ రూమ్ గా మార్చి సహాయక చర్యలను సమన్వయం చేసిన లోకేష్ బాబు, బాధితులతో నేరుగా మాట్లాడి వారికి ధైర్యం చెప్పారని తెలిపారు. ఎక్కడ చిక్కుకుపోయారో వారి లొకేషన్ కోఆర్డినేట్లు, మ్యాప్‌లు సిద్ధం చేయించి, ఢిల్లీలోని ఏపీ భవనంలో అత్యవసర హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం, చిక్కుకున్న వారికి ఆహారం, నీరు, వసతి సదుపాయాలను కల్పించేలా కృషి చేశారని గుర్తుచేశారు. ఈ చర్యలతో మానవతా విలువలను నిలబెట్టిన లోకేష్ బాబు, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ సుమారు 215 మంది తెలుగువారిని సురక్షితంగా రక్షించడంలో కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎప్పుడైనా తెలుగువారికి అపద కలిగితే ముందుండి సాయం చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని మరోసారి నిరూపించారన్నారు. జూన్ 2025 లో కంబోడియాలో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లకు బలైన తెలుగు యువకులను రక్షించడంలోనూ లోకేష్ బాబు ముందుండి కృషి చేశారన్నారు. కానీ ఈ సున్నితమైన సమయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నుంచి మాత్రం కనీస స్పందన కూడా రాలేదని, మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిన సందర్భంలో నిర్లక్ష్యం ప్రదర్శించారని తెలిపారు. గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న వారిని, గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు పడిన వారిని స్వదేశానికి రప్పించడంలోనూ చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించారని, ఇప్పుడు అదే సంప్రదాయాన్ని లోకేష్ బాబు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. నేపాల్ ఘటనతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి మరోసారి భరోసా కలిగిందని తెలిపారు.

## బాల్య వివాహాలు చట్టరీత్య నేరం



**కావలి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ, కావలి వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ల ఆధ్వర్యంలో గురువారం బాల్య వివాహాలపై అవగాహన, తల్లి బిడ్డ ఆరోగ్య సంరక్షిణపై వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి.హెచ్.సి.వైద్యులు యం.మహేష్ మాట్లాడారు బాల్య వివాహాలు చట్టరీత్య నేరమని, 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలిక మరియు 21 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలుడి పెళ్లిళ్లను చేయడం నేరమని, వాటి వలన నష్టాలను వివరించారు. బాల్యవివాహం చేసిన వారెవరైనా నేరస్థులే అని, ఎవ్వరూ కూడా బాల్య వివాహాలు ప్రోత్సహించవద్దని అన్నారు. అనంతరం గర్భవతులకు , బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి, తమ పిల్లలను బాగా చదివించాలని, గర్భవతులు , బాలింతలు రక్తహీనతను అధికమించాలని కోరారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ వారు ఐరన్ పొలిక్ సిరప్ లు, కాల్సియం, విటమిన్స్ సిరప్ లు పంపిణీచేశారు .ఈకార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, కమ్యూనిటి ఆర్గనైజర్ ప్రసాద్ ఎ.యన్.యం లు, ఆషావర్కర్లు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## జన సురక్ష పథకాల పై మహిళల్లో అవగాహనా పెరగాలి



**కోవూరు, సెప్టెంబరు11 ప్రభాతవార్త :** జన సురక్షా అనేది భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సరసమైన ధరలకు సామాజిక భద్రతా భీమా పథకాలేనని ఆర్‌బీఐ జనరల్ మేనేజర్ ఆర్‌కే మహనా అన్నారు. కోవూరులోని కేవీఎస్ కళ్యాణ మండపంలో గురువారం ఎస్‌బీఐ, వ్యవసాయ , వాణిజ్య శాఖ, ప్రధాన శాఖ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి జన సురక్షా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భద్రతా భీమా పథకాలు 2014 సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందని, ఈ పదేళ్లలో 50 శాతం పైగా బ్యాంక్ ఖాతాలు పనిచేయలేకున్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఖాతాదారులు బ్యాంకులకువెళికల ఈకేవైసీ చేయించుకుని తమతమ ఖాతాలను పునరుద్దరించుకోవాలన్నారు. ఆన్‌లైన్ మోసాలపై మహిళలు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వాలు నేరుగా లబ్దిదారుల ఖాతాలో నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు. వాటిలో తల్లికి వందనం అన్నదాత సుఖీభవ పథకాలు ఉన్నాయన్నారు. ఖాతాలు పనిచేయకపోతే నిధులు వారి ఖాతాలో జమ కావడం జరగదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని బ్యాంక్ ఖాతాలను తిరిగి పునరుద్దరించుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అదేవిధంగా అటల్ పెన్షన్ యోజన పథకం కింద 18 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల వయస్సు గల ఖాతాదారులు ఈ పథకంలో చేరితే 60 సంవత్సరాల తర్వాత వారికి పింఛన్ రూపంలో వస్తుందన్నారు. అదేవిధంగా సుకన్య సమృద్ధి యోజన పథకం కింద పుట్టిన బిడ్డ నుంచి 10 సంవత్సరా లోపు ఆడబిడ్డలకు కుటుంబానికి ఇద్దరు చొప్పున ఖాతా ఏర్పాటు చేసుకుంటే ఈ బిడ్డలకు 21



సంవత్సరాలు వచ్చే సరికి భారీస్థాయిలో నిధులు వస్తాయన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి జీవన్ భీమా యోజన పథకంలో అర్హత కలిగి ఉంటే ఏదైనా అనుకోని ప్రమాదం జరిగిన వెంటనే భీమా మొత్తం 2 లక్షల మేర లబ్దిదారునికి జమ అవుతుందన్నారు. ముఖ్యంగా ప్రధానమంత్రి జన్‌దన్ ఖాతాలకు సంబంధించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి బ్యాంక్ ఖాతాదారుడు రీ కేవైసీని చేయించుకోవాలని తెలిపారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండపం ప్రాంగణం నుంచి రుత్వికుల వేద మంత్రాల మధ్య మేళతాళాలతో అధికారులను స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఐ మేనేజర్ రాజేష్ కుండ, ఎల్‌డీఎం ఎస్. మణిశేఖర్, ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ మురళీనాయక్, ఎస్‌బీఐ ఎఫ్ఐ మేనేజర్ మల్లికార్జునబాబు, ఎస్‌బీఐ ఏసీబీ మేనేజర్ బాలకృష్ణ, ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ మేనేజర్ రాఘవేంద్ర, ఎస్‌బీఐ తిరుపతి మేనేజర్ దినేష్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా శివకుమార్ కళాజాత బృందం ఆలపించిన పలు గేయాలు మహిళలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## రైతుల ఆశలు నిరాశలయ్యాయి : సిపిఎం



**బుచ్చి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** ఆరుగాలలు శ్రమించి ధాన్యాన్ని పండించిన రైతులకు గిట్టుబాటు ధర లేక వారి ఆశలు నిరాశలయ్యాయని కైలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాథం విమర్శిం చారు. బుచ్చిరెడ్డి పాళెం లోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని చెప్పి ఇంత వరకు పట్టించుకోలేదని ఆయన మండిపడ్డారు. అకాల వర్షంతో రైతులు తీవ్ర నష్టాలు చవిచూస్తు దళారులకు అమ్ముకుంటున్నారని ఆయన విమర్శించారు. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వం దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వుంటే రైతులకు గిట్టుబాటు ధర లభించి వుండేదని అన్నారు. కోవూరు శాసనస౼భ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కొడవలూరు సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి తప్పక కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. మరలా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సింది జిల్లా కలెక్టర్ కాదు తమ ప్రభుత్వమేనని అన్నారు. రైతులను ఏడిపిస్తే అది మంచిది కాదని అన్నారు. ఈ నెలాఖరుకు పంట కోస్తు ఉంటారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరచి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజలతో మెరుగైన సంబంధాలు కొనసాగించండి : ఎస్ఇ వి.విజయన్



**ఆత్మకూరు, సెప్టెంబరు11, ప్రభాతవార్త :** విద్యుత్ శాఖ సిబ్బంది మెరుగైన సేవలు నిర్వహిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని ఎస్ఇ వి.విజయన్ సిబ్బందికి సూచించారు. గురువారం ఆత్మకూరు విద్యుత్ డివిజన్ లోని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో జిల్లా సూపరెంటెంట్ ఇంజనీర్ వి.విజయన్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయిలో మెరుగైన సేవలందిస్తూ వారితో ఎప్పుడూ మంచి సంబంధాలు కొనసాగిస్తూ మెరుగైన సేవలు చేయాలని సూచించారు. అందుకు జిల్లాలోని కొన్ని కార్యాలయాల పనితీరును గురించి తెలిపారు. వారంలో ఒకరోజు రాత్రి సమయంలో గ్రామాల్లో పర్యటించి విద్యుత్ సమస్యల గురించి గ్రామస్తులను అడిగి తెలుసు కోవాలన్నారు. అనంతరం డివిజన్ పరిధిలో ఉత్తమ సేవలు అందించిన పలువురు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి శాలువాలు, పుష్పగుచ్చాలతో సత్కరించారు. అనంతరం సిబ్బందికి వారి వృత్తిలో ఉపయో గపడే పనిముట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు విద్యుత్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాను నాయక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిన్నస్వామినాయక్, కలిగిరి ఎడి ఇ.కృష్ణమోహన్, కార్యాలయ ఎఒ సుబ్బారావు, డివిజన్, అన్ని మండలాలకు చెందిన ఎఇలు, ఎల్ఐలు, ఇతర సిబ్బంది హాజరయ్యారు.

## ప్రకృతి వ్యవసాయం ద్వారానే ఆరోగ్యకరమైన పంటల ఉత్పత్తి సాధ్యం

\- డిపిఎం రాజ్‌కుమార్



**ఆత్మకూరు , సెప్టెంబరు11, ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని నాగుల పాడులో గురువారం ప్రకృతి వ్యవ సాయంపై రైతులకు అవగాహనా సద స్సు నిర్వహిం చారు. ఈ సంద ర్భం గా డిపిఎం రాజ్‌కుమార్ మాట్లాడు తూ వ్యవసాయంలో ప్రకృతి వ్యవసా య పద్ధతులు రైతులకు కొత్త దిశ చూపు తున్నాయన్నారు. ప్రకృతి సిద్ధంగా లభించే వనరులను వినియోగించుకోవడం ద్వారా కూరగాయలు, పండ్లమొక్కలు, ఆకు కూరలు, వరి మొదలైన పంటలు ఆరోగ్యకరంగా పెరుగుతాయని, మట్టిసారం నిలకడగా ఉంటుందన్నారు. రసాయనాలు అధిక మోతాదులో వాడడం వలన ప్రకృతి కలుషితంతోపాటు భూసారం తగ్గి, ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. సహజంగా ఏర్పడే ఎరువులు, విత్తనాలు, కీటక నియంత్రణ పద్ధతులు రైతులకు తక్కువ ఖర్చుతో అధిక లాభాలు అందిస్తున్నాయన్నారు. పశువుల ఎరువు, ఆకులు, కంపోస్ట్ , వర్మికంపోస్ట్ లాంటి సహజ ఎరువులు మట్టి సారాన్ని పెంచుతాయన్నారు. గుడ్లగూబలు, పక్షులు, చీమలు వంటి జీవులు కీటకాలను నియంత్రించడం ద్వారా రసాయన మందుల అవసరాన్ని తగ్గిస్తున్నాయన్నారు. బహుళజాతి విత్తనాలు వినియోగం కూడా భవిష్యత్ తరాలకు మట్టి శక్తి కాపాడేందుకు తోడ్పడుతుందన్నారు. రైతులందరూ కూడా ప్రకృతి వ్యవసాయం వైపు ఆసక్తి చూపించాలన్నారు. ప్రభుత్వపరంగా రైతులను ప్రోత్సహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం పిఎండిఎస్ విత్తనాలను పంపిణీ చేసి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వి.ప్రత్యూష, మాస్టర్ ట్రైనర్ వెంకటలక్ష్మి తదితరులుపాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతుల పంపిణీ



**మర్రిపాడు, సెప్టెంబరు11, ప్రభాతవార్త :** మర్రిపాడు మండలంలోని చుంచులూరు ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం జరిగిన 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరచి మొదటి, ద్వితీయ, తృతీ య స్థానాలు సాధించిన విద్యార్థులకు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యా యురాలు ముక్కు ప్రమీల వారి భర్త దివంగత శ్రీనివాసులు జ్ఞాపకార్థం 7వేలు, 5వేలు, 3వేలు వంతున నగదు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కంచి ఉపేంద్రనాథ్ జ్ఞాపకార్థం వారి సోదరి కంచి అరుణ గత సంవతసరం 6నుంచి 10వ తరగతి ఫలితాల్లో ప్రథమస్థానం సాధించినవిద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యిరూపాయల వంతున నగదు ప్రోత్సాహకాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేందుకు , పోటీతత్వాన్ని పెంచేందుకు దాతలు చేస్తున్న కృషిని అభినందించారు. ఈకార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జొన్నా సత్యనారా యణ, ఉపాధ్యాయులు వెంకటరమణయ్య, పెంచలరావ్, మల్లిఖార్జునస్వామి, బాలాజీ ,తిరుపాలు, రహీమ, రాజేంద్రకుమార్, శ్రీనివాసులు, సునీత, గ్రామస్తులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్ఈఐఎల్ ఎనర్జీ కంపెనీ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు




**తోటపల్లిగూడూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు పంచాయతీలోని బిట్టు సచివాలయంలో ఎస్‌ఈ ఐఎల్ ఎనర్జీ కంపెనీ సహకారంతో నెల్లూరులోని డాక్టర్ ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో గురువారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరంలో వచ్చిన వారికి కంటి పరీక్షలు నిర్వహించి కొంత మందికి అక్కడే అద్దాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ కంటి హాస్పిటల్ డాక్టర్ మాట్లాడుతూ కంటి చూపు తగ్గకుండా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని అలాగే పుష్కలంగా మంచినీరు తాగాలని ఆయన సూచించారు. అలాగే మంచి నిద్ర కంటికి చాలా మంచిదని, అలాగే ఎక్కువసేపు టీవీ చూడటం, సెల్‌ఫోన్ వాడటం వల్ల కంటిలో ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, త్వరగా కంటి చూపు తొలగిస్తుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ సంవత్సరానికి ఒక సారి కంటి పరీక్షలు చేయించుకోవడం చాలా మంచిదని ఆయన గుర్తు చేశారు. ఎక్కువ సేపు కళ్ళను చేతితో రుద్దడం వల్ల కంటికి ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంటుందని అలా చేయకూడదని అక్కడికి వచ్చిన రోగులకు సూచించారు. చిన్న పిల్లల విషయానికొస్తే తల్లిదండ్రులు పాఠశాల అయిపోయిన తరువాత పిల్లలను ఎక్కువ సమయం బయట ఆడుకునేలా చూడాలని క్రీడలు పట్ల ఆసక్తి పిల్లలకు ఏర్పడేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకుంటే 50 సంవత్సరాలు దాకా అద్దాలు వాడే అవసరం ఉండదని ఆయన పిల్లల తల్లిదండ్రులకు కంటి పరీక్షలు చేయించుకునేందుకు వచ్చిన రోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ సిబ్బంది అలాగే కోడూరు పంచాయతీలోని బిట్టు-2 సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో నలుగురు కూలీలకు గాయాలు



**జలదంకి, సెప్టంబర్11, ప్రభాతవార్తః** జలదంకి మండలం జమ్మలపాలెం కెయురోడ్ సమీపాన విద్యుత్‌షాక్‌తో నలుగురు కూలీలకు గాయాలైనాయి .గ్రామస్తుల కథనం మేరకు ఒకళ్యాణ మండపంలో గురువారం పనులకు వెళ్ళిన చెన్నయ్య, లక్ష్మమ్మ, రత్నమ్మ, అరుణ్‌లు పనిలో నిమజ్జమైవుండగ ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గుర య్యారు. వెంటనే వారిని చికిత్సకై కావలి ఏరియావైద్యశాలకు తీసుకువెళ్ళారు. అనంతరం మైరుగైన వైద్యానికి నెల్లూరుకు తరలించారు.

## స్మశానం కు స్థలం కేటాయించండి



**బిట్రగుంట సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** బోగోలు మండలం తాళ్లూరు గ్రామం లోని అరుంధతివాడ వాసులలకు స్మశాన వాటిక కోసం స్థలాన్ని కేటాయించాలని తహసీల్దార్ ఎస్. శ్రీనివాసులరెడ్డి కి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్మశాన స్థలం లేకపోవడంతో తాము పడుతున్న ఇబ్బందులు ను వారు వినతిపత్రం లో పేర్కొన్నారు. దీనిపైన స్పందించిన తహసీల్దార్ సమస్య పరిస్కారం కోసం చర్యలు తీసుకొంటానని హామీ ఇచ్చారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం



**వింజమూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** పగలంతా కష్టపడి రాత్రి సమయానికి ఇంటికి చేరుకొని సంతోషంగా భార్యా పిల్లలతో ఉండే సగటు జీవికి అనుకోని సంఘటన ప్రమాద రూపంలో ఎదురైతే ఆ పేద గుండె తట్టుకోలేక విలవిలలాడిపోతుంది. అదే సంఘటన వింజమూ రు మండలం ఊటుకూరు పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామా నికి చెందిన తలపల ప్రసాద్ తన కుటుంబ సభ్యు లతో దైవదర్శనం కొరకు తిరుపతికి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా బంధుమిత్రులకు చెప్పుకునేందుకు గ్రామంలోకి వెళ్లిన క్రమంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగి ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్‌కి మంటలు అంటుకోవడంతో పూర్తిగా ఇల్లు దగ్ధమైంది. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. పూరిగు డిసెకు మంటలు వ్యాపించడంతో ఇంట్లో ఉండే వస్తువులు, కొంత నగదు కాలి బూడిదయ్యాయి. సమా చారం అందుకున్న ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. అప్పటికే పూర్తిగా కాలిపోయి ఆసరా లేకుండా, నిలువ నీడ లేదంటూ వారు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం ఆదుకోవాలని చేతులు జోడించి వేడుకుంటున్నారు.

## 15 లోగా స్మార్ట్ కార్డుల పంపిణి పూర్తి చేయాలి

**బిట్రగుంట సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** బోగోలు మండలం లో ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ రైస్ కార్డులను ఈ నెల 15 వ తేది లోగా లబ్దిదారులకు సచివాలయ సిబ్బంది తో రేషన్ డీలర్లు సమన్వయం చేసుకొని పంపిణి పూర్తి చేయాలని మండల తహసీల్దార్ ఎస్. శ్రీనివాసులరెడ్డి ఆదేశించారు. ఈ విషయంలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## వైసిపి రాష్ట్ర ఐటివింగ్ జాయింట్‌సెక్రటరిగ మురళీకృష్ణారెడ్డి



**వరికుంటపాడు, సెప్టెంబర్11, ప్రభాతవార్తః** వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ఐటివింగ్ జాయింట్ సెక్రటరిగ ముడియాల మురళీకృష్ణారెడ్డిని నియమిం చినట్లు రాష్ట్ర కార్యాలయంనుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. వరికుంటపాడు మండలంలోని విరువూరు గ్రమానికి చెందిన ముడియాల మురళీకృష్ణారెడ్డి వైసిపి కార్యకర్తగ నాయకుడిగ విశేష సేవలు అందించడంతోపాటు స్థానిక ప్రజల సమస్యల పరిష్కారంలో ముందంజలోవుండి పార్టీ అభివృద్ధికి బాటలువేస్తుండడంతో గుర్తించిన ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డి అతనికి పదవిరావడానికి విశేషంగ కృషిచేశాడు ఈసందర్భంగ మరళీకృష్ణారెడ్డి మాట్లాడుతు కార్యకర్తగ పార్టి అభివృద్ధికి తాను పడిన కష్టాన్ని గుర్తించి తనకు పదవి అప్పజెప్పిన వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టి అద్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, మరియు నెల్లూరు జిల్లా అద్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఉదయగిరి నియోజక౼వర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, యువ నాయకుడు అభినవరెడ్డికి, ఉదయగిరి మాజి ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహమద్ వరికుంటపాడు మండల వైసిపి కన్వీనర్ మందలపు తిరుపతినాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపాడు. జగనన్న అడుగు జాడల్లో నడుస్తు 2029లో ఉదయగిరి శాసనసభ్యులుగ రాజగోపా ల్‌రెడ్డిని గెలిపించుకునేందుకు తనశాయశక్తుల పాటుపడతానని అన్నారు. పార్టి అభివృద్ధికి కార్యకర్తలకు అండగ నిలిచి అన్నివేళల అందుబాటులో వుంటానని తెలిపాడు. ముఖ్యమంత్రిగ జగన్‌మోహన౼రెడ్డిని గెలిపిం చుకునేందుకు తనవంతు కృషిచేస్తానని పేర్కొన్నారు. ఆయనకు పదవిరావడంపై మండలంలోని వైకాపా శ్రేణుల్లో విరువూరులోని కార్యకర్తలు ఆనందాన్ని వ్యక్తంచేస్తున్నారు.

## సర్వాయిపాలెం గిరిజన కాలనీలోని పేదలకు అన్నదానం



**కావలి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** కావలి పట్టణ నివాసు లు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, సంయుక్త సేవా సంస్థ సీనియర్ సభ్యులు పి.ఐ జాఫర్ ఖాన్ సతీమణి కీ శే వహిదా మొదటి వర్ధంతి సందర్భంగా కావలి పట్టణ పరిసర ప్రాంతమైన సర్వాయి పాలెం గిరిజన కాలనీలోని పేదలకు గురువారం అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడారు తమ యొక్క సంస్థ సీనియర్ సభ్యులు పి ఐ జాఫర్ ఖాన్ వారి సతీమణి వహిదా మొదటి వర్ధంతిని పురస్కరించుకొని పేదలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని తెలియజేశారు. సంస్థ ద్వారా వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. పి ఐ జాఫర్ ఖాన్ గత 12 సంవత్సరాల నుండి సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు సేవలందిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత పి.ఐ జాఫర్ ఖాన్, వారి కుమారుడు ఫిరోజ్ ఖాన్, కుమార్తె డాక్టర్ సల్మా, అల్లుడు డాక్టర్ యిస్మాయిల్ ఖాన్, దాత తమ్ముడు నవాజ్ ఖాన్, వారి కుమారుడు అబిద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు .

## పాముకాటుకు మహిళ మృతి



**బుచ్చి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని మునులపూడి గ్రామ పంచాయితీ రెడ్డిపాళెం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. గెండి సంపూర్ణమ్మ (47) అనే మహిళ పొలం పనికెళ్ళి పొలంలో పాటు కాటు వేయగా మృతి చెందింది. ఈ సంఘటన ఆగ్రామంలో విషాద చాయలు అలముకు న్నాయి. ఆమె భర్తకు మతి స్తితిమితం లేదని తెలిసింది. ఆకుటుంబం సంపూర్ణమ్మపైన ఆధారపడి జీవిస్తోంది. సంపూర్ణ మృతి చెందడంతో ఆకుటుంబం వీధినప డినట్లైంది. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆకుటుం బాన్ని ఆదుకోవాలని స్దానికులు కోరుతున్నారు.

## పాత పెన్షన్ విధానం పునరుద్దరించాలి




**వింజమూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డీఎస్సీ 2003 నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల ఫోరం ఉపాధ్యాయులు గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట తమ సమస్య పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. సందర్భంగా 2003 డీఎస్సీ ఫోరం ఉపాధ్యాయులు, యూటీఎఫ్, ఏపీటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు 57 అనుసరించి పాత పెన్షన్ విధానంను పునరుద్దరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సీపీఎస్ అమలు తేదీ కంటే ముందే వెలువడిన నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగానికి ఎంపిక కాబడి ఇతర కారణాల వల్ల ఆలస్యంగా ఉద్యోగాల్లో చేరి ఉన్న సీపీఎస్ పరిధిలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానంను అమలు చేయాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2003 లో 16449 ఉపాధ్యాయ భర్తీ కొరకు నోటీఫికేషన్ విడుదల చేసిందన్నారు. నోటీఫికేషన్‌కు అనుగుణంగా 2004 ఏప్రిల్ లో పరీక్షలు నిర్వహించి జూన్ 2004 లో ఫలితాలు విడుదల చేసిందన్నారు. కానీ పరిపాలన సంబంధ కారణాల వలన ఫలితాలను అందుకుని డీఎస్సీ ఉపాధ్యాయులు ఉద్యోగంలో జరిగిందన్నారు. అయితే ఫలితాలు విడుదల తేదీ నుంచి ఉద్యోగాలు చేరే కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సెప్టెంబర్ 2004లో సీపీఎస్‌ను అమలు చేయాలని నిర్ణయించిన సమయానికి నోటిఫికేషన్ సమయానికి అమల్లో లేని నోటీఫికేసన్‌లో పేర్కొనబడని నూతన ఫంక్షన్ విధానమైన సీపీఎస్ పరిధిలోకి డీఎస్సీ 2003 ఉపాధ్యాయులను బలవంతంగా నెట్టబడ్డారు అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో సీపీఎస్ ఎస్పీఎస్ అమలు తేదీ కంటే ముందే నోటీఫై చేయబడిన ఖాళీలకు ఎంపిక కాబడి ఇతర కారనాల వలన ఆలస్యంగా ఉద్యోగంలో చేరి ఎన్పిఎస్ పరిధిలో ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయుట కొరకు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని పెన్షన్, పీడబ్ల్యూమెమో 57 ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాల్యాద్రి, మాలకొండయ్య, చిన్నబాబు, వీర రాఘవులు, రవణమ్మ, కామాక్షమ్మ, యుటీఎఫ్ నాయకులు వీరాంజనేయులు, ఏపీటీఎఫ్ నాయకులు కొండారెడ్డి, జక్కం మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.సి.సి సర్టిఫికెట్ల ప్రధానం



**కావలి, సెప్టెంబర్11, ప్రభాతవార్త:** కావలి, పాత ఊరు పురపాలక సంఘ ఉన్నత పాఠశాలకు చెం దిన ఎన్.సి.సి క్యాడెట్లకు ఎన్.సి.సి ఏ సర్టిఫి కెట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఎన్.సి.సి అధికారి షేక్ మస్తాన్ వలి, హవల్దార్ లక్ష్మణ్ సింగ్ లు గురువారం ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని సుజాత మాట్లాడారు ఈ సంవత్సరం జనవరిలో పాఠశాలకు చెందిన ఎన్సిసి క్యాడెట్లు 33 మంది ఎన్.సి.సి ఏ సర్టిఫికెట్ పరీక్షకు హాజరు కాగా 33 మంది ఏ గ్రేడ్ లో ఉత్తీర్ణత సాధించారని తెలియ జేశారు. ఎన్.సి.సి అధికారి మస్తాన్ వలి మాట్లాడారు ఎన్.సి.సి సర్టిఫికెట్ పొందిన వారికి ట్రిపుల్ ఐటి కళాశాలలో సీట్లు సంపాదించడానికి, ఉన్నత విద్య ,ఉద్యోగాలు పొందడానికి అవకాశాలు ఉంటాయని తెలియజేశారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం చలో కలెక్టరేట్



**కావలి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** జిల్లాల విద్యారంగ సమస్యలు పరిష్కరించి చీకటి జీవోలను రద్దు చేయాలని సెప్టెంబర్ 12న జరిగే నెల్లూరు జిల్లా కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని పి.డి.ఎస్.యు ఆధ్వర్య ంలో కావలి పట్టణంలో సంబంధిత పోస్టర్ను గురువారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సంద ర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు సునీల్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావస్తున్న విద్య రంగ సమస్యలు పరిష్కరించకపోవడం దారుణమన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ బాబు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్పులు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, సంక్షేమ హాస్టల్లో ,గురుకుల పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని కోరారు. నెల్లూరు కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ఆందోళన కార్యక్రమాన్ని విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఫీజులు విడుదల చేయకపోవడం వల్ల పేద మధ్య తరగతికి సంబంధించిన విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారన్నారు కొన్ని కాలేజీలు అయితే ఫీజులు కడితేనే కాలేజీకి రాండని ఎగ్జామ్ ఫీజు సైతం కట్టించుకోవడం లేదన్నారు అలాంట కాలేజీల పై చెర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కావల ఇంచార్జ్ శ్రావణ్ కుమార్. శ్రీను ,హర్షిత్, వంశి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు

## సకాలంలో పన్నులు చెల్లించాలి



**కోవూరు, సెప్టెంబరు11 ప్రభాతవార్త :** కోవూరు మండలం కోవూరు, ఇనమడుగు, పడుగుపాడు పంచాయతీలకు సంబంధించి మొత్తం 192 మంది గ్రామాలకు సంబంధించి ప్రజలు పంచాయతీకి చెల్లించాల్సిన ఇంటి పన్నులు, కుళాయి పన్నులు చెల్లించకపోవడంతో వారిపై కోర్టులో దావా దాఖలు చేయడం జరిగిందని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. ఈ మేరకు గురువారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కోవూరు పంచాయతీకి సంబంధించి 169 మందికి గానూ 36,76,170 రూపాయలు , పడుగుపాడు పంచాయతీకి సంబంధించి 19 మందికిగానూ 3,09,322 రూపాయలు, ఇనమడుగు పంచాయతీకి సంబంధించి నలుగురు చాలాకాలంగా బకాయిలు చెల్లించకుండా ఉన్నారని, వారికి సంబంధించి 46,772 రూపాయలు మొత్తం 40 లక్షల మేరకు కోర్టులో దావా దాఖలు చేయడం జరిగిందని, వీరిలో ఇప్పటికే కొంతమంది పంచాయతీకి వచ్చి ఇంటి పన్నులు, కుళాయి పన్నులు చెల్లించారని, మిగిలిన వారు కూడా శుక్రవారం అనగా ఈ నెల 12వ తేది లోగా సంబంధిత పంచాయతీలో చెల్లించి తగు రసీదు పొందాలన్నారు. లేనిప క్షంలో మిగిలిన వారు శనివారం జరిగే లోక్ అదాలత్‌కు హాజరై బకాయిలు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

## బ్యాంక్ రుణాలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, సెప్టెంబరు11 ప్రభాతవార్త :** బ్యాంకుల ద్వారా పొదుపు గ్రూపు మహిళలు తీసుకున్న రుణాలను పూర్తిస్థా యిలో సద్వినియోగం చేసుకుని స్వయం సమృద్ధి సాధించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ మురళీనాయక్ తెలిపారు. కోవూరులోని కేవీఎస్ కళ్యాణ మండపంలో గురువారం జరిగిన గ్రామస్థాయి జన సురక్షా కార్యక్రమంలో భాగంగా 15 పొదుపు గ్రూపులకు 3 కోట్ల మేర రుణాల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బ్యాంకుల ద్వారా గ్రూపులోని ప్రతి మహిళకు 2 లక్షల మేర రుణాలు అందుతున్నాయని, అవసరమైన వారికి స్త్రీ శక్తి ద్వారా మరో 2 లక్షలు వారి ఉపాధిని మరింత పెంచుకునేందుకు అందజేయడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మహిళలు లక్షాధికారులు కావాలనే ప్రభుత్వ ఆశయానికి వారు కూడా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ ఎఫ్ఐ మేనేజర్ పి. మల్లికార్జున బాబు, ఎస్‌బీఐ ఏసీబీ మేనేజర్ బాలకృష్ణ, ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ మేనేజర్ రాఘవేంద్ర, ఎస్‌బీఐ తిరుపతి ఏవో డీజీఎం దినేష్, కోవూరు సంఘమిత్ర ఏపీఎం సుబ్బరాజు, సీసీలు రాజశేఖర్, రాము, మురళి, శోభ, తదితరులు ఉన్నారు.

## స్టారప్ జిస్ట్ ఐడియా చాలెంజ్ 2కే25లో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ



**కోవూరు, సెప్టెంబరు11 ప్రభాతవార్త :** కోవూ రు మండలం గంగవరం గ్రామంలోని గీతాం జలి కళాశాలలో స్టారప్ జిస్ట్ ఐడియా చాలెంజ్ 2కే25 పోటీని గురువారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ శ్రవణ్ కుమార్ అడ్మిషన్ డీన్ ప్రొఫెసర్ కుమార్‌లు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తూ వ్యాపార స్ఫూర్తి పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ సెల్ నిర్వహించడం జరిగిందన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా సమాజంలోని సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలు అందించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ పోటీ విద్యార్థుల్లో వ్యాపారస్ఫూర్తి ఆవిష్కరణల పట్ల ఆసక్తిని రగిలించి భవిష్యత్తులో తమ ఆలోచనలు సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులుగా ప్రోత్సహిస్తుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ డీన్ డాక్టర్ స్వరూప తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కిషోర్, ప్రొఫెసర్ పెంచల్‌రెడ్డి, ప్రొఫెసర్ రజని, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

## ఘనంగా అన్నదానం



**కోవూరు, సెప్టెంబరు11 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో గురువారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదా యబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దాసరి హిమవతి, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మదినా ఇంతియాజ్ జన్మ దినోత్సవ వేడుకలు




**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 11, ప్రభాతావార్త :** మదీనా వాచ్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ హాజీ లయన్ షేక్ ఇంతియాజ్ పుట్టినరోజు వేడుకలకి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ అన్ని దానాలకన్నా అన్నదానం చాలా గొప్పదన్నారు. అనంతరం మదీనా వాచ్ సిబ్బందితో కలిసి ఆయన కేక్ కట్ చేసి, జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో షైక్ షోయబ్, షైక్ ఉస్మాన్ సమీ తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపిన బీజేపీ నేత మిడతల



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త** బీజేపీ సీనియర్ నాయకులు, మిడతల రమేష్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. తన భార్య మిడతల మహాలక్ష్మికి ఇరుకలల పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన పాలక మండలి సభ్యురాలుగా అవకాశం కల్పించిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి ప్రత్యేక అబినందనలు తెలిపారు. గురువారం మాగుంట లేఅవుట్‌లో ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన శ్రీధర్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మిడతల రమేష్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా స్థానికంగా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న మిడతల మహాలక్ష్మికి ట్రస్టు బోర్డు మెంబర్‌గా అవకాశం ఇచ్చి, తమ సహకారాన్ని అందించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డికి, కేంద్ర, రాష్ట్ర జిల్లా నాయకులందరికి తమ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

## మనసు మార్చుకుని చంద్రబాబు కాళ్లు పట్టుకో

### - మాజీ సీఎం జగన్‌కు నుడా చైర్మన్ హితవు



**నెల్లూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త -వైద్యం** మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వీధి రౌడీలా మాట్లాడుతున్నారని నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పీపీపీ పద్దతులు మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇస్తే తప్పేంటి అంటూ ఆయన ప్రశ్నించారు. నెల్లూరులోని ఎన్టీఆర్ భవన్‌లో కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. తాను అధికారంలోకి వస్తే మెడికల్ కాలేజీల అనుమతులు రద్దు చేస్తానని జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. తాను సీఎం అవుతానని జగన్ పదే పదే చెబుతూ పగటి కలలు కంటున్నాడని విమర్శించారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్‌ని బావిలో దుకాలంటూ జగన్ చేసిన వ్యాఖ్యలపై కోటంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ చేసిన పాపాలకి వందల భావుల్లో దూకాలంటూ కోటంరెడ్డి కౌంటర్ ఇచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డి మనసు మార్చుకుని చంద్రబాబు కాళ్లు పట్టుకోవాలని, లేదంటే చరిత్ర హీనుడిగా మారి పోతారంటూ విమర్శించారు. కడప జిల్లా బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడిగా గతంలో జగన్ పని చేశారని, వైసీపీని మూసేసుకొని, జగన్ టీడీపీలో చేరాలంటూ కోటంరెడ్డి వ్యాఖ్యానించారు. వైసీపీ నేతలందరూ జైల్లోనే ఉన్నారని.. త్వరలోనే జగన్ పార్టీని మూసేసుకుని జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. సూపర్ సిక్స్‌లో లేని హామీలను కూడా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు. అంగన్‌వాడీలకు కూడా ప్రభుత్వం ఎంతో లబ్ది చేకూర్చిందని వివరించారు. సూపర్‌సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి లక్షలాది మంది జనం వస్తే.. జనాలు లేరని జగన్ కళ్ళులేని కబోదిలా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి మనసు మార్చుకుని చంద్రబాబునాయుడు కాళ్లు పట్టుకుని క్షమాపణ కోరాలని, అప్పుడే రాష్ట్ర ప్రజలు క్షమిస్తారని లేకపోతే చరిత్రహీనుడుగా మిగిలిపోతాడని ధ్వజమెత్తారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా రౌడీల పార్టీ అని, తాను టీడీపీ నగర ఇన్‌ఛార్జ్‌గా ఉన్న సమయంలో తనను చంపాలని వైసీపీ గూండాలు చూశారని ఆరోపించారు. తనను కారుతో గుద్దించారని, ఎన్నో అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ము ధైర్యం లేని సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని విమర్శించారు.

## వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామిరెడ్డి



**కోవూరు, సెప్టెంబరు11 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శిగా కోవూరుకు చెందిన వైసీపీ సీనియర్ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జునరెడ్డిని నియమించారు. మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పీఏసీ సభ్యులు ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో ఆయనను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు.

## నేడు ఎల్ఆర్ఎస్‌పై అవగాహన సదస్సు

### - ఎమ్మెల్యే, జేసీ, నుడా చైర్మన్ హాజరు



**కోవూరు, సెప్టెంబరు11 ప్రభాతవార్త :** కోవూరులోని పీవీఆర్ కళ్యాణ మండపంలో శుక్రవారం ఎల్ఆర్ఎస్‌పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు కళ్యాణ మండపంలో జరుగుతున్న ఏర్పాట్లను పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, రమేష్ యాదవ్‌లు పరిశీలించారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచ్‌లు, సచివాలయ ఉద్యోగులు ఈ అవగాహన సదస్సుకు హాజరు కానున్నారు. లేఅవుట్లు వేసి వాటికి ప్రభుత్వం ద్వారా గుర్తింపు లేకపోవడంతో కొన్న లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనికి దృష్టిలో పెట్టుకుని ఈ పథకంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు జాయింట్ కలెక్టర్ కార్తీక్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు ఈ సదస్సుకు హాజరువుతున్నారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి : ఎస్ఐ ప్రసాద్ రెడ్డి



**ముత్తుకూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త** చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ముత్తుకూరు ఎస్ఐ ప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పిడతాపోలూరు పంచాయితీలోని దుత్తపాడు, పల్లెపాడు దిబ్బ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. తల్లిదండ్రులు కూడా తమ బిడ్డలకు మంచి అలవాట్లు, సత్ప్రవర్తన కల్గి ఉండేలా బాధ్యత తీసుకోవాలన్నారు. వివాదాలకు దూరంగా ఉండి యువకులు గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దండు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ జన్కో థర్మల్ ప్లాంట్ ఏర్పాటుకు భూములు సేకరించారు

- ఉద్యోగాలు కల్పినలో మొండి చెయ్యి
- కంపెనీలోకి పోకుండా అడ్డుకున్న ఎస్‌పిఎఫ్ సిబ్బంది
- ఆగ్రహం వ్యక్తం చేసిన నాలుగు గ్రామాల నాయకులు
- మండలాధ్యక్షులు మల్లికార్జున యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి

**ముత్తుకూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త** ముత్తుకూరు మండలంలోని నేలటూరులో ఏర్పాటై ఉన్న ఏపి జెన్కో థర్మల్ ప్లాంట్‌లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటూ టిడిపి నాయకులు గురువారం సిఈతో మాట్లాడేందుకు వెళ్తుంటే గేటు వద్ద ఎస్‌పిఎఫ్ సిబ్బందికి, నాయకులు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఎస్‌పిఎఫ్ సిబ్బంది గౌరవంగా వ్యవహరించుంటే బాగుండేదని టిడిపి నాయకులు తెలిపారు. అనంతరం జెన్కో సిఇతో మండలాధ్యక్షులు మల్లికార్జున యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి మాట్లాడుతూ భూములు ఇచ్చిన రైతులకు ఇంటికి ఒక ఉద్యోగం కల్పిస్తానని ఇవ్వకపోవడంతో యువత జీవనోపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేసారు. అయితే నేటికి గ్రామాభివృద్ధి చెందకపోవడం బాధాకరమన్నారు. ఈ సమస్య పై అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వద్దకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ నాలుగు బస్సుల్లో రైతులను తీసుకెళ్ళినా నేటికి సమస్య పరిష్కారం కాలేదని వాపోయారు. అలాగే పైనాపురం గిరిజన కాలనీని తరలించాలని త్వరిత గతిన పునరావాస కేంద్రాన్ని నిర్మించాలని గ్రామస్తులు కోరారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని పై అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సిఈ చెప్పడంతో వారు వెను తిరిగారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, పైనాపురం సర్పంచ్ విజయ్, జనార్ధన్, తిరుమల శెట్టి సతీష్ నాయుడు, గోపాల్ రెడ్డి, శోభన్, కొత్తపల్లి రమేష్, దండు శ్రీనివాసులు, శ్రీధర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, పార్లపల్లి శ్రీనివాసులు రెడ్డి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో పిఆర్ఎన్ విద్యార్థుల ప్రతిభ






**కోవూరు సెప్టెంబర్ 11 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన కళ ఉత్సవ్2025 జిల్లా స్థాయిలో నిర్వహించిన గ్రూప్ సాంగ్ పోటీలలో కోవూరుకి చెందిన పచ్చిపాలరామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోనత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు విద్యార్థుల్లో దాగి ఉన్న కళాత్మక ప్రతిభను పెంపొందించే దిశగా వారిలో దాగివున్న ప్రతిభను జిల్లాస్థాయిలో వెలికి తీసి వారిని రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలోకి పంపడమే కళా ఉత్సవ్ యొక్క ప్రధాన ఉద్దేశం ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు కీర్తన పూజిత కావ్య యశ్వంతిక సంగీతం టీచర్ అనూష పర్యవేక్షణలో ఈ ప్రథమ బహుమతి సాధించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినులు తమ పాఠశాల పేరు ప్రతిష్టలనుమరింత ఇనుమడింప చేశారని రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా తమ విద్యార్థులు మంత్రి ప్రతిభ కనబరిచి మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షి ంచారు ఈ సందర్భంగా ఆమె సంగీతం టీచర్ ను విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు

## తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తాం : ఎమ్మెల్యే



**కందుకూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సరైన గౌరవం సముచిత స్థానం కల్పిస్తామని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వలేటివారిపాలెం మండలం, అంకభూపాలపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బక్కమంతుల మాల్యాద్రి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చెంచు శ్రీనివాసులు, డీలరు పంది లక్ష్మీనారాయణ బూత్ కమిటీ నెంబరు బత్తుల సైదులు, ప్రగడ తిరుపాలు ప్రగడ అనంతయ్య, పంది మాల్యాద్రి ఆధ్వర్యంలో వడ్డేరపాలెం చెందిన 32 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పార్టీలో చేరిన నూతన సభ్యులకు పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని, అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. పార్టీలో కొత్తగా చేరిన ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం, గుర్తింపు లభిస్తాయని, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వైసీపీని వీడి బత్తుల రమణయ్య, బండారు సీతారాములు, బండారు బ్రహ్మయ్య ,బత్తుల వెంకటరత్నం, తమ్మిశెట్టి మాలకొండయ్య, బండారు శ్రీను బండారు, శేషగిరి బత్తుల రాము, బండారు వెంకటేశ్వర్లు, బండారు వెంకట్రామయ్య ,బండారు ప్రసాద్, బండారు కొండయ్య, బత్తుల చినరాములు ,బండారు సూర్యనారాయణ, కుంచాల శ్రీను ,కుంచాల అంకమ్మరావు ,బండారు చిన్న వెంకటే తమ్మిశెట్టి ,రమణయ్య బత్తుల చిరంజీవి, బత్తుల గోపి ,బత్తుల సీతారాములు ,తమ్మిశెట్టి పుల్లయ్య, బండారు రంజాన్, ఉండారు ఖాజావలి, బండారు హజరత్ ,బండారు వంశీ ,బండారు ప్రసాద్, తమ్మిశెట్టి ముత్యాలరాజు, బత్తుల శివ ,బత్తుల బ్రహ్మేంద్ర ,బత్తుల శేషగిరి, బత్తుల గురవయ్య ,బత్తుల రాజమోహన్ కుటుంబాల వారు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు.

## కరేడు భూ సమస్య పై సబ్ కలెక్టర్ కు వినతి



**కందుకూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** ఇండోసోల్ కు మా భూములు ఇవ్వం మా గ్రామాన్నిఖాళీ చేయం అని కరేడు ఉప్పరపాలెం గ్రామ దళితులు గురువారం సబ్ కలెక్టర్ హిమవంశీ కి వినతి పత్రం సమర్పించారు. దళిత కాలనీవాసులు, మహిళలు ఈ సందర్భంగా తమ గోడును సబ్ కలెక్టర్‌కి తెలిపారు. మా గ్రామంలో ఉన్న 30యాక్ట్ ను, రైతులు ప్రజలపై మరియు మాకు మద్దతు తెలిపిన ప్రజా సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉప్పర పాలెం గ్రామస్తులు గంజి చిన కోటేశ్వరరావు, గంజి ప్రసాద్, గంజి అభిషేక్, గంజి శ్రీను, కొట్టే మాల కొండయ్య, గంజి రమణమ్మ, పిచ్చమ్మ, తోపాటు ప్రజా సంఘాల నాయకులు జీవీబీ కుమార్, జి వెంకటేశ్వర్లు, వీసం. విజ య్,సిఎస్ సాగర్, ఆర్ మోహన్, కే నాంచార్లు, ఎం సుభాను ఉన్నారు. ఉప్పరపాలెం దళితులకు, కరేడు రామకృష్ణాపురం గిరిజనులు కత్తికొండయ్య, యేసు రాణి, సురేంద్ర, శిరీష, అర్చన తదితరులు సంఘీభావం తెలిపారు

## వైద్యశాల సిబ్బంది పై పేషంట్ అటెండర్ దాడి



**కావలి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** కావలి ఏరియా వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగపై వైద్యశాలకు పేషెంట్ అటెండర్ గా వచ్చిన వ్యక్తి దాడి చేసే సంఘటన గురువారం జరిగింది. కావలి వన్ టౌన్ పోలీసుల సమాచారం మేరకు కావలి రూరల్ మండలం, రాజువారి చింతలపాలెం గ్రామానికి చెందిన మొగిలి హనుక్ కావలి ఏరియా వైద్యశాలకు పేషెంట్ అటెండర్ గా రావడం జరిగిందన్నారు .మద్యం సేవించి వచ్చి డాక్టర్లను మహిళ సిబ్బందిని దుర్భాషలాడటం జరిగిందన్నారు అక్కడ పనిచేస్తున్నయం.ఎన్.ఓ ఉద్యోగి మధు తల పై పదునైన రాయితో దాడి చేయడం జరిగిందన్నారు .మధు తలకు తీవ్ర గాయాలు కావడంతో వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కావలి వన్ టౌన్ ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## వైసీపీ పైశాచిక ఆనందం పొందుతోంది : టీడీపీ దళిత మహిళలు ఆగ్రహం



**నెల్లూరు క్రైమ్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం చేస్తున్న రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమా న్నిచూసి ఓర్వలేక దుష్ప్రచారాలు చేస్తున్న వైసీపీ శ్రేణులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని నెల్లూరు సిటీ టిడిపి దళిత మహిళా నేతలు మండిపడ్డారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ కార్యకర్త బొజ్జ ఐశ్వర్యపై చర్యలు తీసుకోవాలంటూ నెల్లూరు నగరంలోని నవాబుపేట పోలీస్ స్టేషన్లో సీఐ కు టిడిపి దళిత మహిళలు ఫిర్యాదు చేశారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా చర్యలు తీసుకోవాలని వారు సిఐకు విన్నవించారు. ఈ సందర్భంగా నెల్లూరు నగర తెలుగుదేశం పార్టీ దళిత మహిళలు మాట్లాడుతూ వైసీపీ కార్యకర్త బొజ్జ ఐశ్వర్య సోషల్ మీడియా వేదికగా కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేయడం సరి కాదంటూ మండిపడ్డారు. సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడినట్టు ఫేక్ వీడియోను క్రియేట్ చెయ్యడం దారుణం అన్నారు. ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్న వైసీపీ శ్రేణులకు ప్రజలే సరైన సమయంలో తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని నెల్లూరు నగర టిడిపి దళిత మహిళలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ దళిత మహిళా నాయకులు మరియు కార్యకర్తలు నెలటూరి సుబ్బలక్ష్మి ్మ, కూలి. కళవతి, మంగమ్మ, ఉమ, మహేశ్వరి, కృష్ణవేణి సుగంధి, శి. కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి స్కూలు ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డుని అందుకున్న సద్గురు సిల్వర్ వోక్స్ యాజమాన్యం




**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 11, ప్రభాతావార్త** నగరంలోని స్థానిక సద్గురు సిల్వర్ ఓక్స్ స్కూల్ 2024-25 విద్యా సంవత్సరానికి జాతీయ స్థాయిలో స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డ్‌కి ఎం పికైంది. బుదవారం సాయంత్రం న్యూ డిల్లీలో జరిగిన అవార్డ్ ప్రదానోత్సవంలో ఆ స్కూల్ డైరెక్టరులు షణ్ముఖ ఆచారి, వెంకటాద్రి నాయుడులు, జాతీయ స్థాయి అవార్డ్‌ను అందుకున్నారు. జాతీయ స్థాయిలో స్కూల్స్ యొక్క నాణ్యత పై ర్యాంకింగ్ ఇచ్చే సెంటర్ ఫర్ స్కూల్ ర్యాంకింగ్స్ బ్రెయిన్ ఫీడ్ ఇండియా" సంస్థలు సంయుక్తంగా ప్రతి ఏడాది జాతీయ స్థాయిలో ఉత్తమ స్కూల్స్‌కి ఈ అవార్డ్స్‌ను ప్రధానం చేస్తారని, ఐతే ఈ సంవత్సరం ఆంధ్రప్రదేష్ నుండి సద్గురు సిల్వర్ ఓక్స్ స్కూల్‌కి రావడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని స్కూల్ డైరెక్టర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సంగం బ్యారేజికి జలకళ నదిలో దిగరాదంటూ హెచ్చరికలు



**సంగం సెప్టెంబర్ 11 ప్రభాతవార్త** సోమశిల నుండి 1850 క్యూసెక్కుల నీటిని పెన్నాదిగువ ప్రాంతాలకు విడుదల చేశారు. దీనికి తోడు ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు పెన్నా బ్యారేజి మరో 15 వందల క్యూసిక్కులు నీరు చేరుతోంది. దీంతో సంగం బ్యారేజి నుండి దిగువకు 2 వేల క్యూసిక్కులు నీటిని ఇరిగేషన్ అధికారులు విడుదల చేశారు. నీటి విడుదల ఇంకా పెరిగే అవకాశం ఉన్నందున పెన్నా పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దారు సోమ్లానాయక్, ఇరిగేషన్ ఏఈ వినయ్ హెచ్చరించారు. పశువులు మేపుకునే వారు మత్స్యకారులు పెన్నానదిలో దిగరాదని హెచ్చరించారు. సంగం ఆనకట్ట, సంగం బ్యారేజి జలకళతో కళకళలాడుతో కనిపిస్తుంది.

## ఇంజినీరింగ్ విభాగ అధికారులతో సమీక్ష

### - ఎస్.ఈ.రామ్మోహన్ రావు





**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం అధికారులు , సిబ్బందిలతో సూపరింటెండింగ్ రామ్మోహన్ రావు వారాంతపు సమీక్ష సమావేశాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఈ. మాట్లాడుతూ తాగునీటి పన్ను కమర్షియల్, నాన్ కమర్షియల్ పన్ను వసూళ్లపై నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని సిబ్బందిని ఆదేశించారు. బకాయిలు ఉన్న వినియోగదారులకు డిమాండ్ నోటీసులు జారీ చేయవలసినదిగా అమెనిటీస్ కార్యదర్శులను ఆదేశించారు. ఇప్పటివరకు కుళాయి పన్నులు బకాయిలు ఉన్న 167 మందికి కోర్టు ద్వారా నోటీసులు జారీ చేసి ఉన్నామని, నోటీసులు అందుకున్న పిదప అందులో 30 మంది కార్యాలయానికి 18 లక్షలు రూపాయలు చెల్లించారని తెలిపారు. ఈనెల 13వ తారీకు శనివారం కోర్టు ఆవరణ లో జరగనున్న నేషనల్ లోక్ అదాలత్ కు నోటీసులు అందుకున్న బకాయిదారులు (చెల్లించిన వారు మినహా) హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అమెనిటీస్ కార్యదర్శులకు సూచించారు. హౌసింగ్ కు సంబంధించి ఇప్పటివరకు జరిగిన జరిగిన పురోగతిపై హౌసింగ్, నగరపాలక సంస్థ డి.ఈలు ఏ.ఈ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా స్టేజ్ కన్వర్షన్లు ఆర్.ఎల్.టు.ఆర్.సి, ఆర్.సి.టు కంప్లిషను, టైప్ వన్ కన్స్ట్రక్షన్ లబ్ధిదారులు సొంతంగా ఇల్లు కట్టుకునేలా ప్రోత్సహించాలని ఎస్.ఈ సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శేషగిరిరావు, రహంతూ జానీ, అనిల్ కుమార్, హౌసింగ్ డీ.ఈ.ఈ.లు, ఏ.ఈ.లు, వార్డు సచివాలయ కార్యదర్శులు ఫిట్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ బజార్ పనుల పరిశీలన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై ఓ నందన్ స్థానిక జాకీర్ హుస్సేన్ నగర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ బజార్ పనులను గురువారం పర్యవేక్షించారు. నిర్దేశించిన సమయంలోగా అన్ని పనులను పూర్తిచేసి, స్మార్ట్ స్ట్రీట్ బజార్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్రమణ ఫిర్యాదుపై పరిశీలన



నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక ఫతే ఖాన్ పేట రామాలయం ప్రాంతంలో రోడ్డు ఆక్రమణపై వచ్చిన ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు గురువారం పర్యటించారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు సమస్యను క్షుణ్ణంగా విచారించి తగిన చర్యలను తీసుకొని శాశ్వత పరిష్కారం అందించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, సచివాలయ వార్డు ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.